A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 37 గురువారం 03 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /


### వైఎస్ఆర్ సంపూర్ణ పోషణను

## ప్రారంభించిన సీఎం జగన్.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూలై 2: గర్భిణీలు, బాలింతలకు ఇచ్చే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హెూం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రారంభించిన సీఎం జగన్సమీక్షమహిళాశిశు సంక్షేమశాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష.



హాజరైన మహిళాశిశు సంక్షేమశాఖమంత్రి కె వి ఉషశ్రీచరణ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, మహిళాశిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జి జయలక్ష్మి, ఏపీడెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫెడరేషన్ ఎండీ ఎ బాబు, పాఠశాల విద్యాశాఖ (మౌలికవసతులు కల్పన) కమిషనర్ కాటమనేని భాస్కర్, పౌరసరఫరాలశాఖ ఎండీ జి వీరపాండ్యన్, ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖ కమిషనర్ జె నివాస్, మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎ విజయ సునీత.

## బ్రో సినిమాపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా: అంబటి రాంబాబు



పవన్ కల్యాణ్, సాయిధరమ్ తేజ్ నటించిన బ్రో సినిమాపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని మంత్రి అంబటి రాంబాబు బుధవారం అన్నారు. ఈ రోజు తాను ఢిల్లీకి వెళ్తున్నానని చెప్పారు. ఒక కీలకమైన విషయమై తాను వెళ్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ నుండి వచ్చాక తాను అన్ని వివరాలను మీడియాకు చెబుతానని తెలిపారు.బ్రో సినిమాకు అక్రమమార్గంలో విదేశీ పెట్టుబడులు వచ్చాయని అంబటి ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నానని చెప్పారు. ఈ సినిమాకు సంబంధించి తాను చెప్పాల్సింది చెప్పానని, అలాగే బ్రో చిత్ర నిర్మాత కూడా తాను చెప్పాల్సింది చెప్పారని అన్నారు. ఈ సినిమాలో శ్యాంబాబు క్యారెక్టర్ ఎవరిదో ప్రజలందరికీ తెలుసునని చెప్పారు.బ్రో సినిమాలో తనను పోలిన పాత్ర ద్వారా కించపరిచారని అంబటి ఆరోపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్రో సినిమా వ్యవహారంలో అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఈడీ, సీబీఐలకు ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లుగా వార్తలు వచ్చాయి. పార్టీ ఎంపీలతో కలిసి ఆయన ఢిల్లీలో ఫిర్యాదు చేసేందుకు వెళ్తున్నారని తెలుస్తోంది.



## చెల్లెమ్మ పురందేశ్వరి కాకి లెక్కలు చెబుతోంది - విజయసాయిరెడ్డి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి ఇటీవలే ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా నియమితురాలైన సంగతి తెలిసిందే. రాష్ట్ర బీజేపీ పగ్గాలు అందుకోవడం ఆలస్యం... నేరుగా వైసీపీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ నేపథ్యంలో, పురందేశ్వరి వ్యాఖ్యలపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందించారు. ఏపీకి నాలుగేళ్లలో ఒక్క పరిశ్రమ రాలేదంటూ గాలి మాటలెందుకు? అంటూ ఘాటుగా బదులిచ్చారు. పార్లమెంటులో ఆర్థికమంత్రి స్వయంగా ప్రకటించినా గానీ, చెల్లెమ్మ పురందేశ్వరి ఏవో కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. "ఈ నాలుగేళ్లలో మీరు ఒక్కసారి కూడా రాష్ట్రానికి రాలేదన్నది వాస్తవం. బావ కళ్లలో ఆనందం కోసం కాదమ్మా... ప్రస్తుతం ఉన్న పార్టీ కోసం పనిచేయొచ్చు కదా!" అంటూ విజయసాయి వ్యాఖ్యానించారు

# లోక్‌సభలో మళ్లీ గందరగోళం

- మణిపూర్, ఢిల్లీ ఆర్డినెన్స్‌లపై ఆందోళన
- సభను నేటికి వాయిదా వేసిన సభాధ్యక్షుడు
- సభ్యుల తీరుకు నిరసనగా సభకు స్పీకర్ ఓంబిర్లా గైర్హాజరు





న్యూఢిల్లీ,ఆగస్ట్2 :
పార్లమెంట్ ఉభయసభల్లో విపక్షాల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అలాగే వాయిదాలు కూడా తప్పడం లేదు. వర్షాకాల సమావేశాల ప్రారంభం నుంచి మణిపూర్ హింసాత్మక ఘటనలపై పార్లమెంటులో చర్చ కోసం విపక్ష పార్టీలు పట్టుబట్టాయి. దాంతో ఎలాంటి తొలి వారం పూర్తిగా ఎలాంటి కార్యకలాపాలు లేకుండా ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగింది. ఇప్పుడు మణిపూర్ అంశానికితోడు ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు వ్యతిరేకంగా విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగుతున్నారు. బుధవారం లోక్ సభ ప్రారంభం కాగానే మణిపూర్ అల్లర్లు, ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుకు వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దాంతో సభలో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో స్పీకర్ లోక్‌సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం రెండు గంటలకు సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభాపతి లోక్‌సభను రేపటికి వాయిదా వేశారు. అయితే లోక్ సభలో అధికార, ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్న తీరుపై సభాపతి ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎడతెగకుండా సభా కార్యకలాపాలకు అంతరాయం కల్పిస్తుండటాన్ని తప్పుబట్టారు. సభా గౌరవానికి అనుగుణంగా సభ్యులు ప్రవర్తించే వరకు తాను సభకు హాజరుకాబోనని మంగళవారం హెచ్చరించారు. ఈ హెచ్చరికకు అనుగుణంగానే ఆయన బుధవారం సభాధ్యక్ష స్థానంలో కనిపించలేదు. మణిపూర్ సమస్యపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా పార్లమెంటులో ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యులు అవిశ్రాంతంగా పట్టుబట్టారు. దీంతో లోక్ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్ సభ కార్యకలాపాలను బుధవారం బీజేపీ ఎంపీ కిరీట్ సోలంకి నిర్వహించారు. సభ్యులు శాంతియుతంగా వ్యవహరించాలని కిరీట్ కోరినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆయన సభను వాయిదా వేశారు. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంత ప్రభుత్వ సవరణ బిల్లు, 2023ను బుధవారం లోక్ సభ పరిశీలించి, ఆమోదించవలసి ఉంది. కానీ సభ వాయిదా పడటంతో అది సాధ్యం కాలేదు.

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు గత నెల 20న ప్రారంభమైనప్పటి నుంచి అధికార, ప్రతిపక్ష సభ్యులు పదే పదే అంతరాయం కలిగించడంపై స్పీకర్ ఓం బిర్లా అసంతృప్తిగా ఉన్నారనే విషయాన్ని అధికార, ప్రతిపక్ష సభ్యులకు అధికారులు తెలిపారు. ఇదిలావుండగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు లోక్ సభలో ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై చర్చ ఈ నెల 8 నుంచి ప్రారంభమవుతుంది. 10వ తేదీన మోదీ సమాధానం చెబుతారు.

## నేను బీజేపీలో చేరానంటే చాలామందికి ఆశ్చర్యం వేయవచ్చు కానీ..: జయసుధ




కులాలు, మతాలపరంగా కాకుండా తాను ప్రజలందరికీ మంచి చేయాలనుకుంటున్నానని, అందుకే బీజేపీలో చేరానని ప్రముఖ సినీ నటి జయసుధ అన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్, పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో ఆమె నేడు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తాను బీజేపీలో చేరడానికి ముఖ్య కారణం ప్రధాని నరేంద్ర మోదీ అని, ఆయన నాయకత్వంలో భారత్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ విషయాన్ని తాను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని, అందరికీ తెలిసిందేనన్నారు.తాను బీజేపీలో చేరానంటే చాలామందికి ఆశ్చర్యం వేయవచ్చునని, కానీ కులాలపరంగా కాకుండా మంచి కోసం పని చేయాలని భావిస్తున్నానని చెప్పారు. బీజేపీలో చేరడంపై ఏడాదిగా చర్చలు జరుగుతున్నాయని, అమిత్ షాను కూడా కలిశామన్నారు. నటిగా తాను అందరికీ చెందిన వ్యక్తిని అన్నారు. ప్రజలకు... పేదలకు సేవ చేయాలనే ఉద్ధేశ్యంతోనే బీజేపీని ఎంచుకున్నట్లు చెప్పారు. తాను సికింద్రాబాద్, ముషీరాబాద్‌ల నుండి పోటీ చేస్తాననేది కేవలం ప్రచారం మాత్రమే అన్నారు. తాను ఇక సినిమాల కంటే రాజకీయాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తానని చెప్పారు

## మన భూపేశ్ రెడ్డి బుల్లెట్‌లా దూసుకుపోతున్నాడు: చంద్రబాబు

### జమ్మలమడుగులో చంద్రబాబు రోడ్ షో

### స్థానిక ఎమ్మెల్యే తన కోసమే తాను పనిచేస్తాడన్న చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు కడప జిల్లా పర్యటన కొనసాగుతోంది. చంద్రబాబు ఈ మధ్యాహ్నం కడప జిల్లా జమ్మలమడుగులో రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మలమడుగు టీడీపీ నేత భూపేశ్ రెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్నాడని కొనియాడారు. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే మాత్రం తన కోసమే తాను పనిచేస్తాడని విమర్శించారు. ఆఖరికి చికెన్ షాపులో కూడా వసూళ్లకు పాల్పడుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఇంతకంటే నీచం ఉంటుందా.... మన ఎమ్మెల్యే ఇలాంటివాడంటే సిగ్గనిపించడంలేదా? అని వ్యాఖ్యానించారు. ఇద్దరిలో ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్ షోలో పాల్గొన్న ప్రజల ఉత్సాహం చూస్తుంటే తనకు ఎలాంటి అనుమానం లేదని, వచ్చే ఎన్నికల్లో జమ్మలమడుగులో టీడీపీ గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. భూపేశ్ రెడ్డి బుల్లెట్ లా దూసుకుపోతున్నాడని అన్నారు. సీఎం బాటలోనే పలువురు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నడుస్తున్నారని, సీఎంకు దోచుకోవాలని తప్ప ప్రజలకు మేలు చేయాలని లేదని అన్నారు. ఈ ముఖ్యమంత్రి ఒక్క ప్రాజెక్ట్ అయినా కట్టాడా? ఒక్క ఎకరానికైనా నీరిచ్చారా? అని ప్రశ్నించారు

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 2:

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నంద్యాల సర్వజన వైద్యశాల నందు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు కన్సాలిడేటెడ్ జీతం మాత్రమే ఇస్తున్నారు మరియు ఆలా కాకుండా %ా=జ% 2010 మరియు 2014 రాష్ట్ర విభజనకు ముందు 100 % గ్రాస్ ఇచ్చే విధంగా అమలు చేయాలి. నోటిఫికేషన్, మెరిట్, రోస్టర్ ద్వారా ఎంపిక చేయబడి 5 సంవత్సరములు పైబడి పనిచేస్తున్న ప్రతి కాంట్రాక్ట్ ఎ ఉదద్యోగస్తునికి రెగ్యులర్ చేయ్యాలి. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఏకారణం చేతనైన మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్



ఉద్యోగులకు హెల్త్ కార్డ్ సదుపాయం కల్పించాలి.రెగ్యులర్ ఉద్యోగస్తుల మాదిరి కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు కూడా అన్ని రకాల సెలవుల సౌకర్యం కల్పించాలి. ముఖ్యంగా మెడికల్ % డ% హెల్ప్ డిపార్టెమెంట్ ఉద్యోగస్తులకు.ఉద్యోగుల సమస్యలు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.



అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఏకారణం చేతనైన మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకురెగ్యులర్ ఉద్యోగస్తుల మాదిరి అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు కూడా సెలవుల సౌకర్యం కల్పించాలి ముఖ్యంగా మెడికల్ %డ% హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులకు 35 రోజులు సి.యల్స్ - ఎందుకంటే వీరికి పబ్లిక్ సెలవులు ఉండవు.

# పెండింగ్లో ఉన్న ఓటర్ల జాబితా పరిశీలనను పూర్తి చేయండి.

## -రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్షించిన డిఆర్ఓ పుల్లయ్య

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 02:

తప్పులు లేని పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పన నిమిత్తం బిఎల్ఓ లకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య కోరారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్వో, ఏఈఆర్వోలు, బిజెపి తరపున ఎం. గంగాధర్, సిపిఐ పార్టీ తరపున ఎన్ రంగనాయుడు, సిపిఐఎం ప్రతినిధి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ తరపున నరేంద్ర కుమార్, వైయస్సార్ సిపి పార్టీ తరపున అనిల్ అమృతరాజ్, సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ పుల్లయ్య మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ద్వారా తప్పులు లేని పారదర్శక ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గత నెల 21 వ తేదీ నుండి బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు భూస్థాయి ఏజెంట్లను నియమించడంతోపాటు పారదర్శక ఓటర్ల జాబితాకు సహకరించాలన్నారు. పెండింగ్లో ఉన్న ఇంటింటి సర్వే ను నిర్ణీత కాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆయన ఆదేశించారు.

బూత్ స్థాయి అధికారులు వాలంటీర్లతో కూడి ఇంటింటి సర్వే చేపడుతున్నారని రాజకీయ పార్టీల నాయకులు డిఆర్ఓ దృష్టికి తీసుకురాగా అలాంటి చర్యలు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈఆర్వో, ఏఈఆర్ఓ లను డిఆర్ఓ ఆదేశించారు. హొటల్ జాబితాలో చనిపోయిన ఓట్లను తొలగించడంతోపాటు గిరిజన ప్రాంతాలలో ఉన్న



ఓట్లను పరిశీలించి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలని వారు కోరారు. ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు, తొలగింపులు, స్త్రీ పురుష నిష్పత్తి, బోగస్ ఓట్లు ఒకే ఇంట్లో 10 ఓటర్లకు మించిన కుటుంబాలు తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓ ను యూనిట్ గా తీసుకుని పారదర్శకంగా పరిశీలించి ఓటర్ల జాబితాలో నమోదు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి బూత్ స్థాయి ఏజెంట్లు కూడా పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని డిఆరోఓ తెలిపారు.

# తప్పుడు విద్యార్హతలతో గ్రంథాలయ సంస్థలో ఉద్యోగానికి, సహకరించిన నంద్యాల యంఈఓ : బిటిఎఫ్

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 2:

ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో ఎస్.సి మరియు ఎస్.టి బ్యాక్ లాక్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ మేరకు అందులో గల ఒక ఎస్.సి బ్యాక్ లాక్ ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ కొరకు కొందరు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ వారు తయారుచేసిన సీనియారిటీ జాబితాలో తప్పుడు విద్యార్హతల సర్టిఫికేట్లు సమర్పించిన టి. నాగ భాస్కర్ మొదటి స్థానంలో, వాస్తవ విద్యార్హతలు సమర్పించిన జి. స్వర్ణ లత అను నేను రెండవ స్థానంలో ఉన్నానని, వాస్తవాలపై విచారించి తప్పుడు విద్యార్హతల సర్టిఫికేట్లు సమర్పించి ఉద్యోగం పొందిన టి. నాగ భాస్కర్ ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం నుండి తొలగించి, తదుపరి అర్హురాలుగా ఉన్న తనకు ఉద్యోగ అవకాశం కల్పించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, నంద్యాల వారికి జూలై 17న పిర్యాదు చేసినట్లు భాదితురాలు స్వర్ణలత తెలిపారు.బాధితురాలు స్వర్ణలత మాట్లాడుతూ ఇది కేవలం నంద్యాల మండల విద్యాధికారి ఎస్.బ్రహ్మం, మరియు నంద్యాల ఉప విద్యాశాఖాధికారి శ్రీ మహమ్మద్ బేగ్ మరియు శ్రీ సత్యవాణి విద్యామందిర్ హైస్కూల్, ఆత్మకూరు యాజమాన్యం వారు కలిసి చేసిన తప్పిదాలు మరియు మోసాల వల్లనే అర్హురాలినైన తనకు గ్రంథాలయ సంస్థ ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ కోల్పోయానని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

అంతేకాకుండా మోసాలకు పాల్పడి, పైరవీలకు పాల్పడుచు వాస్తవ విద్యార్హతలు కలిగిన వారి జీవితాల్లో చీకటి నింపుతున్న కళంకిత విద్యాశాఖాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.బహుజన్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల మండల విద్యాధికారి శ్రీ ఎస్. బ్రహ్మం, నంద్యాల ఉప విద్యాశాఖాధికారి శ్రీ మహమ్మద్ బేగ్ మరియు శ్రీ సత్యవాణి విద్యామందిర్ హైస్కూల్, ఆత్మకూరు యాజమాన్యం వారు కలిసి చేసిన తప్పిదాలు మరియు మోసాల వల్లనే శ్రీమతి స్వర్ణలత గ్రంథాలయ సంస్థ ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ కోల్పోయారని వాస్తవ ఆధారాలతో గౌరవ కలెక్టర్కి మరియు జిల్లా విద్యాశాఖ అధికారులకు 17.07.2023న పిర్యాదు చేసినట్లు తెలిపారు. సదరు పిర్యాదుపై స్పందించిన కలెక్టర్ గారు 24.07.2023ననే విచారించి 15 రోజుల్లో విచారణ నివేదిక సమర్పించాలని నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి గారిని ఆదేశించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ విషయంలో ఇదివరకే పలు విచారణలు చేసినట్లు మరియు నివేదికలు సమర్పించినట్లు తెలుస్తోంది. అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది కలిసి దోషులను రక్షించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. తప్పులు చేసిన అందరిపై చీటింగ్ క్రిమినల్ కేసుకు సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు.



జిల్లా గ్రంథాలయ సంస్థ వారు ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకొన్న మరికొంతమందిలో తప్పుడు విద్యార్హత సర్టిఫికేట్లు సమర్పించినట్లు, ఆ తప్పుడు సర్టిఫికేట్లను వి ఉషారాణి గారికి శ్రీ లక్ష్మి రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్, కర్నూలు, సూర్య దీపక్ గారికి ద్వారకామయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నంద్యాల, బాలరాజు నాయక్, భాగ్యలక్ష్మి బాయి గారలకు శ్రీ సత్యవాణి విద్యామందిర్, ఆత్మకూరు, వీరన్న గారికి సి.ఎస్.ఐ హైస్కూల్, నందికోట్కూర్ స్కూల్ యాజమాన్యాలు తప్పుడు విద్యార్హత సర్టిఫికేట్లు జారీ చేసినట్లు నంద్యాల మండల విద్యాధికారి శ్రీ ఎస్.బ్రహ్మం, నంద్యాల ఉప విద్యాశాఖాధికారి శ్రీ మహమ్మద్ బేగ్ వారలు గుర్తించారు. అలాంటి స్కూళ్ళపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారో? తీసుకోలేదో ఆ విషయాలన్నియు విద్యాశాఖాధికారులు స్పష్టం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు.

# కండ్ల కలకలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## - డాక్టర్ రమేష్ ఎంబిబిఎస్

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 02:



కండ్ల కలగలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ రమేష్ ఎంబిబిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిసర ప్రాంతాల్లో కండ్ల కలకల కేసులు ప్రబలుతున్నాయని ప్రజలు వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు, సూచనలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా వాతావరణం మార్పులు వల్ల ప్రభలుతున్నట్లు తెలిపారు.కండ్ల కలకలు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కళ్ళజోడు ఉపయోగించాలని,కళ్ళు ఎరుపుగా మారి మంటలు, దురద, నీరుకారడం వంటి లక్షణాలు ఉంటాయనన్నారు. చేతులతో కళ్ళను తాకినప్పుడు చేతులు శుభ్రం చేసుకునే వరకు ఏ వస్తువులను తాకరాదు అన్నారు. ఇంట్లో ఒకరు వాడిన కండువాలు, దుస్తులు, సబ్బులు, వాడ రాదన్నారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పిల్లలు దీని బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలు తీవ్రమైతే వెంటనే స్థానిక వెద్యులను సంప్రదించాలని సూచించారు.

# బ్రహ్మం గారి కాలజ్ఞానం ప్రకారం చోటు చేసుకున్న వింత ఘటన.

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 02:



మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో వేప చెట్టుకి పాలు కారుతున్న వింత ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. సద్గురు శ్రీశ్రీ బ్రహ్మం గారు చెప్పిన కాలజ్ఞానం ప్రకారం కలియుగంలో ఈనాడు వేప చెట్టుకు పాలు కారుతున్న వింత ఘటన సాకలిపేట తూమ్ ప్రసాద్ రైతు ఇంటి వద్ద చోటు చేసుకోవడంతో ప్రజలంతా ఆశ్చర్యానికి గురై తండోపతండాలుగా చూడటానికి వస్తున్నారు.



# వినుకొండ వైఎస్సార్సీపీలోకి భారీగా చేరికలు.

ఆంధ్ర ప్రగతి వినుగొండ జులై 2:

వినుకొండ నియోజవర్గం వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఒకవైపు టీడీపీ నాయకుడు నారా లోకేష్ యువగళం యాత్ర వినుకొండలో ప్రారంభం అయిన రోజే.. టీడీపీ సానుభూతిపరులు దాదాపు 100 కుటుంబాలు వైఎస్ఆర్ సీపీలో చేరారు. వినుకొండ నియోజకవర్గంలోని బోళ్లపల్లి మండలం కనమలచెరువు గ్రామానికి చెందిన సుమారు 100 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో వైఎస్సార్సీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధిని తాము చూడలేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఆకర్షితులమయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

# పులిమద్ది గ్రామంలో వైఎస్సార్ సంపూర్ణ టేక్ హెూమ్ పంపిణీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 2:



?నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో వైయస్సార్ సంపూర్ణ కార్యక్రమం బుధవారం అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ రఘురాం రెడ్డి లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో భోజనానికి రావడం ఇబ్బందిగా ఉండటం వల్ల వారి ఇంటికే సరుకులు పంపిణీ చేస్తే బాగుంటుందన్న ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ టెక్ హెూమ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అందువల్ల అంగన్వాడీ కేంద్రాలకు రాకుండానే గర్భిణీ స్త్రీలకు బాలింతలకు నెలకు ఒకసారి మూడు కేజీల బియ్యం కేజీ కందిపప్పు అర్థ కేజీ నూనె 25 గుడ్లు రెండు లీటర్ల పాలు వైయస్సార్ కిట్టుతో రకరకాల వస్తువులు ఇంటికే ఇవ్వాలని నిర్ణయించామని ఒకటో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు తల్లి బిడ్డకు ఇవ్వాలని తల్లిపాల ప్రాముఖ్యత గురించి కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ సుజాతమ్మ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంజనీర్ హరిప్రసాద్ ఇంతియాజ్ గ్రామ ప్రజలు అంగన్వాడీ టీచర్ ఎం నిర్మలమ్మ గ్రామంలో ఉన్న బాలింతలు గర్భవతులు ఎల్లమ్మ మరియమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్ల రామయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మద్దికేర కైలాష్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 2:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ వర్ల రామయ్య గారి జన్మదిన వేడుకలలో పాల్గొని శు భాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోడూరి అఖిల్ మరియు పశ్చిమ ఎస్సి సెల్ అధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి మురళి, తూర్పు ఎస్సి సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు, మైలవరం ఎస్సి సెల్ అధ్యక్షుడు ప్రకాష్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కైలాష్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దేవ కంచర్ల, నాగరాజు, వడ్డేశ్వరం ప్రసాద్, వడ్డేస్వరంవెంకటేశ్వరావు, బేతపూడి సుధాకర్ తదతరులు పాల్గోన్నారు.

# పరిశుద్ధ్య కార్మికురాలు మృతి, తక్షణ సాయం అందజేసిన గ్రామపంచాయతీ.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్టు 2:

మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలో పారిశుద్ధ్య కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్న యం జ్యోతమ్మ అను మహిళ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు . పరిశుధ్య కార్మికురాలు జోతిమ్మ మృతి చెందడంతో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్ గ్రామపంచాయతీ అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బసాపురం అబ్దుల్ సలాం చేతుల మీదుగా పదివేల రూపాయలు తక్షణ సహాయం అందజేశారు.

జ్యోతమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .

నేడు మృతి చెందిన జ్యోతమ్మ సుమారు 25 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పరిశుధ్య కార్మికురాలుగా పనిచేసే గ్రామంలోని పలువురు ప్రముఖులకు సుపరిచితురాలుగా ఉండేదని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఆంధ్ర ప్రగతి తెలుగు దినపత్రిక

గురువారం 03 08-2023 ఆగస్టు

# చంద్రబాబు జగన్ ఇద్దరు రాయలసీమ ద్రోహులే.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 2:
నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటిస్తూ నీటి ప్రాజెక్టుల మీద ఒక అబద్ధపు ప్రచారానికి తెరదీశారు బ్రిటిష్ వారి తర్వాత ఆంధ్రప్రదేశ్లో నీటి ప్రాజెక్టులు మొత్తం కూడా నేనే నిర్మించాను అని చెప్పడం చాలా హాస్యస్పదంగా ఉంది. ప్రపంచంలోనే కుబేరుడు అయినటువంటి మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ యావత్ తన ఆస్తిని మొత్తం కూడా దేశంలో నీటి వనరుల కొరకు అన్ని ప్రాజెక్టులు నిర్మిస్తూ తెలుగు రాష్ట్రాలలో కూడా నాగార్జునసాగర్ ,శ్రీశైలం, నిర్మిస్తూ ఆ తర్వాత ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ పివి నరసింహారావు మన్మోహన్ సింగ్ వీరందరి కృషితో ఎన్నో ప్రాజెక్టులను నిర్మించి తాగు సాగునీటి అవసరాలను తీర్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు వారు కూడా నిబద్ధత కలిగిన వ్యక్తులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ దేశం కొరకు హరిత విప్లవాన్ని నిర్మించారు
మాజీ ముఖ్యమంత్రి సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రజలను ఆంధ్రప్రదేశ్ ప్రజలను అబద్ధాల మాటలతో నమ్మించే ప్రయత్నం చేయడం చాలా బాధాకరం తెలుగు గంగ ప్రాజెక్టు డి పి ఆర్ తనే తయారుచేసి తనే ప్రాజెక్టు నిర్మించినట్టుగా చెప్పడం ఎంతవరకు సబబు తెలుగుదేశం పార్టీ నిర్మాణం జరగకముందే వెలుగోడు రిజర్వాయర్కు డిపిఆర్ తయారై ప్రాజెక్టు అనుమతులు వచ్చాయి ఆ తర్వాత రాజకీయ పరిణామాలలో భాగంగా ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి కావడం వల్ల ఆరోజు శంకుస్థాపన చేయడం జరిగింది ఆ తర్వాత నిర్మాణంలో చంద్రబాబు నాయుడు ఎంతో ఆలస్యం ప్రదర్శించినప్పటికీ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని మద్రాస్ కు నీళ్లు ఇవ్వడానికి త్వరగా పనులు పూర్తి చేసిన విషయాన్ని ఆయన మర్చిపోయినట్లు ఉన్నారు
అలానే గుండ్రేవుల ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో డి పి ఆర్ తయారు చేపించి 180 కోట్లు ఖర్చుచేసి ఆరోజు ఉన్న ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు కేటాయించి డిపిఆర్ ను పూర్తి చేసి తర్వాత నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఓన్లీ ఒక జీవో రూపంలో ఆ ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి రాయలసీమ రైతాంగాన్ని సాగు తాగునీరు అందకుండా వారు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు
పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీ కృషి చాలానే ఉంది ఆ ప్రాజెక్టు ఆలస్యం కావడానికి కారకుడు చంద్రబాబు నాయుడు ఆరోజు పక్కన ఉన్న రాష్ట్రం తో కేసులు వేపించి ఆ ప్రాజెక్టును అడ్డుకొని ప్రయత్నం చేసిన వ్యక్తి ఈ రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారు అని అంటే అది నారా చంద్రబాబునాయుడు ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టిసీమ ప్రాజెక్టును ముందుకు



తీసుకెళ్లి పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజ్ లో నీరు కలవడానికి ఇబ్రహీంపట్నం వరకు తొరిత గతిగా ఆ కాలువలను నిర్మించిన కాంగ్రెస్ పార్టీని మరిచి అదికూడా నేనే చేశాను అని అబద్ధ మాటలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు
తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇద్దరు కూడా రాయలసీమకు ద్రోహం చేస్తున్న వ్యక్తులే ఈ ఇద్దరు వ్యక్తులు రాయలసీమ అవసరాలను తమ స్వార్ధ రాజకీయాల కొరకు వాడుకుంటూ వారి పబ్బం గడుపుకుంటున్నారు ఈ విషయాన్ని రాయలసీమ ప్రజలందరూ కూడా గమనించాలి లేకపోతే రానున్న రోజుల్లో రాయలసీమ ప్రాంతం పూర్తిగా వీరి మోస పూరిత కార్యక్రమానికి గురి అవుతుందని ఈ సందర్భంగా తెలియ చేసుకుంటున్నాను ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి ఆరోజు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ముఖ్యమంత్రిగా ఉన్న దామోదరం సంజీవయ్య కోట్ల విజయభాస్కర్ రెడ్డి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో రాయలసీమ సాగు తాగునీరు ప్రాజెక్టులు సుంకేసుల ,గాలేరు నగరి, హంద్రీనీవా, మల్యాల, పోతిరెడ్డిపాడు, అభివృద్ధికరణ కుందూ నది పరివాహక ప్రాంతానికి సమృద్ధిగా నీళ్ళు నీరు అందించే కార్యక్రమం రైతుకు భరోసా ఉండే విధంగా రైతుకు ధైర్యం ఉండే విధంగా ఆరోజు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాలన్నీ చేపట్టడం జరిగింది
మాజీ మంత్రివర్యులు వ్యవసాయ శాఖ మంత్రిగా రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న రఘువీరారెడ్డి మల్యాల నుంచి అనంతపురం జిల్లాలో జీడిపల్లి రిజర్వాయర్ వరకు వారి కృషితో పూర్తిచేసి కర్నూలు జిల్లాలో డోను పత్తికొండ ప్రాంతాలకు కూడా ఎన్నో చెరువులను నింపుతూ ఆ ప్రాంత రైతులకు కూడా ఒక భరోసానిస్తూ ఆరోజు కాంగ్రెస్ పార్టీ ఒక నిర్ణయాత్మకమైన కార్యక్రమాన్ని చేయగలిగారు ఇటువంటి గొప్ప కార్యక్రమాలను మరిచిపోయి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తనే ఈ ప్రాజెక్టులన్నీ రాయలసీమ ప్రాంతంలో పూర్తి చేసినట్టుగా చెప్పుకోవడం చాలా దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన రావు పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, జిల్లా కోశాధికారి ఎస్ వై డి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శివరెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో బస్సు జాతను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 2:
మణిపూర్ సంఘటనపై పార్లమెంట్లో సమాధానం చెప్పలేక ప్రధాని నరేంద్ర మోడీ ముఖం చాటేశారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జి. ఓబులేసు, పి. రామచంద్రయ్య, జగదీష్ లు ఆరోపించారు. మణిపూర్ లో జరిగిన సంఘటనపై సుప్రీంకోర్టు ఆక్షేపిస్తున్నా ప్రధాని మోడీలో చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సీపీఐ నంద్యాల జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓబులేసు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికలకు ఇప్పటినుండే కసరత్తు ప్రారంభించిందన్నారు. గత కొన్ని రోజుల నుండి పార్లమెంటు, రాజ్యసభలు మణిపూర్ ఘటనపై ఎంపీలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ప్రధాని మోడీ ముఖం చాటేశారని, ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలపై అలాగే మణిపూర్ ఘటనపై ప్రధాని మోడీ ఎందుకు నోరు విప్పడం లేదని నిలదీశారు. ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం పెడితే ఈనెల 8న చర్చ, 10న మోడీ సమాధానం చెపుతామని అంటున్నారని వివరించారు. రాష్ట్రంలో జగన్ విధ్వంసక చర్యలకు పాల్పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాయలసీమను రత్నాలసీమగా మారుస్తానని చంద్రబాబు ప్రాజెక్టుల పర్యటన బాట పట్టారని, మరి గతంలో అధికారంలో ఉన్నపుడు ఎందుకు ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఆగస్టు 17న విశాఖ స్టీల్ ప్లాంట్




నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో బస్సు ప్రచార జాత నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా నంద్యాల జిల్లాలో కూడా జాతాను జయప్రదం చేసేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య మాట్లాడుతూ మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలను తిప్పి కొట్టాలన్నారు. దేశంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు.దేశ వ్యాప్తంగా దాదాపు 3.5లక్షల మంది
రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, మన రాష్ట్రం రైతుల ఆత్మహత్యలో మూడవ స్థానంలో ఉందన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయి 3 నెలలు కావస్తున్నా ఇంతవరకు పంటలకు సాగునీరు లేదన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జగదీష్ మాట్లాడుతూ బిజెపి ఒకవైపు పవన్ కళ్యాణ్ తో పొత్తు పెట్టుకుని, మరోవైపు ఢిల్లీలో జగన్ తో దోస్తీ చేస్తుందని, టిడిపితో పొత్తుకు వెంపర్లాడుతుందని ఆరోపించారు. బిజెపికిఒక విధానం అంటూ లేదని, అధికారమే పరమావధిగా ఉందన్నారు. ప్రాంతీయ పార్టీలను భయపెడుతూ వారిని లొంగదీసుకుని తమ చెప్పు చేతల్లో ఉంచుకొని ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుందన్నారు..కడపకు చెందిన రామచంద్రయ్య అనే వ్యక్తికి ఎటువంటి రాజకీయ పదవిలేకున్న వై కేటగిరి భద్రత ఎలా కల్పిస్తుందని నిలదీశారు. ఢిల్లీలో జగన్ 22 మంది ఎంపీలను పెట్టుకుని కూడా కేంద్ర ప్రభుత్వానికి అవిశ్వాస తీర్మానంలో మద్దతిస్తున్నాడని పేర్కొన్నారు. సేవ్ ఏపీ పేరుతో సిపిఐ పార్టీ 26 జిల్లాల్లో ప్రచార జాత నిర్వహిస్తుందన్నారు. దేశంలో బీజేపీని, రాష్ట్రంలో వైకాపాను ఓడించేందుకు కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని సిపిఐ పోరాటం సాగిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ లు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేసిన తాసిల్దార్.

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 2:
మండల కేంద్రము లోని సిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని ఒకటవ సచివాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, కిట్లను గ్రామపంచాయతీ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర,వైస్ ప్రెసిడెంట్ బసాపురం ఇంతియాజ్



అధ్యక్షతన తాషిల్దార్ షేక్ మొహిద్దిన్ బుధవారం పంపిణీ చేశారు.
శిరివెళ్ల 1 వ సచివాలయం లోని సమావేశ భవనంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బసాపురం అబ్దుల్ సలాం, ఐసీడీఎస్ సుపర్ వైజర్ ఎం అనురాధ అధ్వర్యంలో గర్భిణీలు బాలింత మహిళలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేసి వాటి యొక్క ఉపయోగాలను వివరించారు.సిరివెళ్ల మండలంలోని గోవింద పల్లె సిరివెళ్ల సెక్టార్లలో 431 మంది గర్భిణీ మహిళలకు, 366 మంది బాలింత మహిళలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేసినట్లు సూపర్ వైజర్ అనురాధ తెలియజేశారు.వైయస్సార్ సంపూర్ణ పోసన కిట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ బాలింత మహిళలకు పంపిణీ చేసేందుకు గ్రామానికి చేరుకున్న కిట్లను వారు పరిశీలించారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం జగనన్న ప్రభుత్వం అమలుచేస్తున్న ఈ పథకం మహిళలు పురిటి పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి రక్తహీనతను అరికట్టి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తూ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వసుంధర మండల కమిటీ సభ్యులు గర్భిణీ బాలింత మహిళలు. ఆలయ చైర్మన్ తిమ్మరాయుడు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి.

### -జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగల భరత్ కుమార్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, ఆగస్టు 2: రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగల భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన శిరివెళ్ల మండలంలోని బోయలకుంట్ల రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు గురించి రైతులకు వివరించారు. రైతులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకము, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువుల పంపిణీ గురించి వివరించారు.ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బోయలకుంట్ల గ్రామ సలహా మండలి చైర్మన్ శివలింగం రైతులకు ఎరువులను సకాలంలో అందించి ఎరువుల కొరత లేకుండా చూడవలసిందిగా జిల్లా అడ్వైజ్ రిపోర్టు చైర్మన్ ను కోరడం జరిగిందన్నారు. దీనికి జిల్లా అడ్వైజర్ బోర్డ్ చైర్మన్ స్పందిస్తూ తప్పకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కౌలు రైతులకు సంబంధించి అర్హత కలిగిన ప్రతి రైతు సిసిఆర్సి కార్డులను పొందాలన్నారు.
అలాగే అర్హత కలిగిన వారికి కౌలు రైతు భరోసా ద్వారా ప్రభుత్వం నుండి ప్రతి సంవత్సరం రూ.13,500 పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని వివరించారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న వివిధ పథకాలు గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జింకల నాగన్న, వైసీపీ నాయకులు జింకల నారాయణ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, శిరివెళ్ల మండల పరిధిలోని గ్రామస్థాయి వ్యవసాయ సలహా మండలి చైర్మన్లు, మండల స్థాయి అధికారులు, ఆర్ బి కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం.

## -ఏపీయూడబ్ల్యూజే.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 2:
జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా వారిపై తిరిగి ఎదురు కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్లాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమావేశం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల మిని ఆడిటోరియంలో జరిగింది. ఈ సమావేశానికి చలంబాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్, జిల్లా గౌరవ సలహాదారులు మారం జనార్దన్ రెడ్డి, శశి శేఖర్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుబాబు, ఉస్మాన్ భాషలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ తీవ్రంగా ఖండించింది. గత నెల జూలై 15న మహానంది గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష ప్రభుత్వ కార్యక్రమంలో వార్త రిపోర్టర్ మధుపై వైసిపి నాయకులు దాడి చేశారు. ఈ దాడి హెయమైన చర్య అని అభివర్ణించారు. దాడి చేయడమే కాకుండా బాధిత రిపోర్టర్ కు అండగా ఉన్న మరొక జర్నలిస్ట్ మధుపై కౌంటర్ గా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఆత్మకూరు ప్రాంతానికి చెందిన ఒక రిపోర్టర్ తనకు అనుకూలంగా వార్తలు రాయలేదని



ఒక ప్రజాప్రతినిధి ఆయన భార్యను ఉద్యోగం నుండి తొలగించడం ఎంతవరకు సమంజసమని వారు నిలదీశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుకునేందుకు దశలవారీగా ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ దిగ్గజం అంబటి ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఇటీవల కాలంలో జర్నలిస్ట్ ల కుటుంబ సభ్యుల మృతికి, వీర జవాన్ మహేష్ ఆత్మ శాంతించాలని రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.



# మస్తాన్ వలి స్వామి దర్గాను దర్శించుకున్న ఏపీ నీటి పారుదల శాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 2:
శిరివెళ్ల మండలంలోనియర్రగుంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని ఉన్న మస్తాన్ వలి స్వామి దర్గాను బుధవారం నాడు ఏపీ నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయన మస్తాన్ వలి స్వామి దర్గాకు చేరుకోగానే పసుపుల దర్గా శంకర్, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక పూలమాలతో స్వాగతం పలుకారు. అనంతరం గంగుల ప్రభాకర్ రెడ్డి మస్తాన్ వలి స్వామికి సంబంధించిన 7 మకమ్ లను దర్శించుకొని అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, మస్తాన్వలి స్వామి దర్గా నిలిచిందనీ అందువల్ల నియోజకవర్గంలో ఎలాంటి అల్లర్లు, అరాచకాలు జరగకుండా, కుల,మత బేధాలు లేకుండా అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉండాలని, ప్రజలు శాంతి మార్గంలో నడవాలని, పంటలు బాగా సమృద్ధిగా పండాలని, కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్



సుభాన్ హోలి, ఉపసర్పంచ్ ప్రతాపరెడ్డి, గ్రామీణ బ్యాంకు చైర్మన్ చిన్ననాగిరెడ్డి, గాజ కృష్ణారెడ్డి, గుండం తిరుపతిరెడ్డి, లాయరు సిరిగిరి రామిరెడ్డి, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు

# గిరిజనులపై అటవి శాఖ అధికారుల దౌర్జన్యం.

ఆంధ్ర ప్రగతి వెలుగోడు ఆగస్టు 2:
మేస్తున్న ఆవులను అడ్డగించి, మహిళపై దురుసుగా ప్రవర్తించిన అటవీశాఖ అధికారులు.
వెలుగోడు మండలం గట్టు తండాలో గిరిజనులు గోవులను మేపుకుంటుంటే అటవీశాఖ అధికారులు అడ్డగించి ఆవుల యజమానులపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. అడ్డొచ్చిన గిరిజన మహిళాన్ని చూడకుండా ఆమెపై దురుసుగా ప్రవర్తించి దౌర్జన్యానికి పాల్పడం దుర్మార్గమని ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మండిపడ్డారు.
బుధవారం వెలుగోడు మండలంలోని గట్టు తండాలో మేతకు ఆవులను మేపుకుంటుంటే అట్టివిశాఖ అధికారులు గిరిజనుల పై తిరగబడ్డారు. మేతకు వెళ్తున్న ఆవులను అడ్డగించి గిరిజనుల పట్ల దౌర్జన్యానికి పాల్పడ్డారు. దాదాపు మూడు గంటల పాటు గిరిజనుల అడవి శాఖ అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. గట్టు తండాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తండావాసులు సంఘ నాయకులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, కరివేన రవీంద్ర నాయక్, వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, నాగేష్ నాయక్ రామకోటి నాయక్, వెంకటేష్ నాయక్ లింగస్వామి నాయక్, ఘటన స్థలానికి జరిగిన విషయంపై ఆరాధిశారు.



ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ
వందల సంవత్సరాల నుంచి గట్టు తండావాసులు అడవిలో నివసిస్తూ గోవులను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. గోవులను మేతకు తీసుకెళ్తుంటే ఫారెస్ట్ అధికారులు కక్ష గట్టి గోవులను అడవిలోకి వెళ్ళనీవకుండా అడ్డగించి ఆవుల యజమానులపై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గమైన చర్యని అన్నారు. గతంలో రిజర్వాయర్ మంజూరైనప్పుడు అప్పటి ప్రభుత్వమే ఒక్కొక్కరికి 50 సెట్లు కేటాయించి 60 కుటుంబాలకు పునరావాసం కల్పించి రోడ్లు డ్రైనేజీ కుళాయిలు అనేక వసతి సౌకర్యాలతో గట్టు తాండ ను ఏర్పాటు చేసింది అయితే ఇప్పుడు కేవలం వెలుగోడు రేంజర్ గిరిజనులపై కక్ష కట్టి ఆవుల మేతకు అనుమతించకుండా గిరిజనులకు నరకం చూపిస్తున్నారని వాపోయారు. వందల సంవత్సరాలు చరిత్ర ఉన్న గట్టు తాండకు ఎన్నడు లేనివిధంగా ఈ మధ్యకాలంలో ఇలా జరగడం సిగ్గుచేటు అన్నారు. కలెక్టర్ గారు చెప్పిన ఆయన మాటలను లెక్కచేయకుండా వ్యవహరిస్తున్న వెలుగోడు రేంజర్ పై అలాగే గిరిజనులపై దౌర్జన్యానికి పాల్పడిన ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గట్టు తాండ గ్రామ పెద్ద సక్రియ నాయక్, రెడ్డి నాయక్, చిన్న నాయక్, చందు నాయక్, బాలు నాయక్, కృష్ణా నాయక్, లాలు నాయక్, సుబ్బా నాయక్, నాగేశ్వర్ నాయక్ నాగేశ్వర్ నాయక్, ఈశ్వర్ నాయక్, చందు నాయక్, హనుమా నాయక్, గిరిజన మహిళలు తదితరులు ఉన్నారు.

# ఫారెస్ట్ అధికారుల మొండివైఖరి విడనాడాలి.

- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె బాల నాయక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 2:



ఎన్నో ఏళ్ల నుండి అడవిలో ఆవులను మేపుతూ జీవనం సాగిస్తున్న వెలుగోడు గట్టు తాండ గిరిజనుల పట్ల ఫారెస్ట్ అధికారులు కక్షపూరితముతో వారి ఆవులను అడవులలో మేతకు పోనివ్వకుండా వారిని అడ్డుకోవడం ఫారెస్ట్ అధికారులకు తగదని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ %ూఖ%.బాల నాయక్ ఫారెస్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అమాయక గిరిజనులపై దౌర్జన్యాలకు దిగవలసిన అవసరమేంటని ఎన్నో ఏళ్ల నుండి అక్కడే ఉండి అడవిని నమ్ముకుని తమ ఆవులను కాపాడుకుంటూ వాటిలోనే జీవనాభివృద్ధి సాగిస్తున్న గిరిజనులకు ఆవులు అడవిలో పోవడానికి పర్మిషన్ లేదని ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం హేయమైన చర్యని గిరిజనులకు ఇబ్బందికి గురి చేస్తే భారీ స్థాయిలో ఆందోళన చేపడతామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాల నాయక్ తన ఆవేదాన్ని వ్యక్తం చేశారు.

## అంగళ్ళ యజమానులను హెచ్చరించిన ఎస్ఐ నాగేంద్రప్రసాద్ .



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 02:
మహానంది మండలం గాజులపల్లె నంద్యాల జాతీయ రహదారిలోని మెట్ట నందు దుకాణాల యజమానులను బుధవారం రాత్రి మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ అంగళ్ళ ముందర వాహనాలు నిలబడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ రహదారి గుండా నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారని, దుకాణదారులు రోడ్డుపై ఎటువంటి వాహనాలను నిలుపకుండా చూసుకోవాలని, ఎవరైనా వాహనాలు నిలిపి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే అంగళ్ల యాజమాన్యాలపై కేసులను నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నలుగురు అధికారులను సస్పెండ్ చేసిన కర్నూలు జిల్లా కలెక్టర్.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఆగస్టు 2:



కర్నూలు జిల్లాలో నలుగురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ జి.సృజన ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి టి. నాగరాజు నాయుడు తెలిపారు. గ్రామకంఠం భూముల సర్వే, నివేదికలను పంపించడంలో సంబంధిత కార్యదర్శులు ఎస్. పరుశురాం, జి.వినోద్ కుమార్, బి. సోమప్ప, కే. శ్రీరాములు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కలెక్టర్ వారిపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారన్నారు.

# శిల్పా కుటుంభం ఓటమే మా ధ్యేయం.

### ...అధిష్టానం ఆదేశిస్తే నంద్యాల బరిలో. ..శిల్పా ను ఓడించే కొత్త నాయకుడు వస్తె స్వాగతిస్తాం.

### ...నంద్యాల టికెట్ రేసులో శిల్పా చక్రపాణి రెడ్డి వున్నారు. ..తెలుగుదేశం పార్టీ హయంలోనే సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం.

### ...వైసిపి ప్రభుత్వం రాయలసీమకు అన్యాయం చేసింది.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 2:
నంద్యాలలో శిల్పా కుటుంబాన్ని ఒడించడమే మా ధ్యేయమని తెలుగుదేశం యువనాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి పేర్కొన్నారు. డబ్బు ఇష్టా రాజ్యాంగ వెదజల్లుతూ అవినీతికి కొమ్ము కాస్తున్న శిల్పా కోటను బద్దలు కొడతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంచనల వ్యాఖ్యలు చేశారు. అధిష్టానం ఆదేశిస్తే నంద్యాల బరిలో వుంటానని అన్నారు. అధిష్టానం శిల్పా కుటుంబాన్ని ఓడించే అభ్యర్థిని ప్రకటిస్తే టికెట్టు ఇచ్చినా, ఇవ్వకపోయినా తెలుగుదేశం అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని అన్నారు. నంద్యాల ఎన్నికల భరిలో శిల్పా కుటుంభం లోని శిల్పా చక్రపాణి రెడ్డి టికెట్ ఆశిస్తున్నారని పేర్కొన్నారు. మీడియా తెలుగుదేశం పార్టీ పై ఎక్కువ ప్రేమ చూపిస్తుందని చలోక్తులు విసిరారు. నంద్యాల తెలుగుదేశం పార్టీలో వున్న నాయకులు మూడు కార్యాలయాలు వున్నాయని టికెట్ ఎవరికో అని రాస్తున్నారని, వైసీపీలో కూడా మాకంటే ఎక్కువ నాయకులు పుట్టుకొచ్చారు అన్నారు. వైసీపీలో మలికి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మిద్దె శాంతి రాముడు తో పాటు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సోదరుడు ప్రస్తుత శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నంద్యాల టికెట్ ఆశిస్తున్నారు అన్నారు. సండే ఎమ్మెల్యే శిల్పా కుటుంభం సీటు ఎవరికి ఇస్తారో స్పష్టత లేదన్నారు. వైసిపి లో అయిదు కార్యాలయాలు వున్నాయని మీడియా వారిపై కూడా ప్రేమ చూపించాలని సరదాగా కోరారు. తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నానని కొందరు నాయకులు దృష్ప్రచారాన్ని ఖండించారు. అధిష్టానాన్ని ధిక్కరిస్తూ ఏనాడూ మాట్లాడలేదని అన్నారు. మా కుటుంభం పై అవాకులు, చెవాకులు పెల్చేవారికి గట్టి సమాధానం చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ లో ఏర్పాటుచేసిన కార్యకర్తలు సమావేశంలో మా అక్క అఖిల ప్రియ తో మాట్లాడుతూ ఆళ్లగడ్డలో చురుకుగా పనిచేస్తూ, కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం జండా ఎగుర వేయాలని చెపితే, కొందరు వక్రీకరించి నంద్యాల కు సంబంధం లేదు కేవలం ఆళ్లగడ్డలో నే పరిమితం కావాలని చెప్పినట్లు ప్రచారం చేయడం తగదన్నారు. నద్యాలకు విఖ్యాత్ కు ఏమి సంబంధం ఉందని చెప్పేవారికి గట్టి సమాధానం చెప్పారు. 2004 నాలుగు నుంచి శిల్పా మోహన్ రెడ్డి ఎమ్మెల్యే గా మత్రిగా పని చేసి డబ్బు అనే సిస్టమ్ తో అవినీతి సామ్రాజ్యాన్ని సృష్టించారని ఆరోపించారు. 2014 ఎన్నికల్లో ఆరు నెలలు ముందు మా తండ్రి భూమా నాగిరెడ్డి నంద్యాల అభ్యర్థిగా నిలబడి శిల్పా కోటను బద్దలు కొట్టారు అన్నారు. నాన్న విజయానికి కార్యకర్తలు ఎంతో కృషి చేశారని ఆయన కోసం కేసులు, శిక్షలు, జైలుకు వెళ్లారని అటువంటి కార్యకర్తలు కాపాడుకోవడం నా బాధ్యత అన్నారు. భూమా నాగిరెడ్డి ఎమ్మెల్యే గా వుంటూనే చనిపోయారని అన్నారు. పదవి కోసం కాదు అధిష్టానం టికెట్టు ఇచ్చినా ఇవ్వకపోయినా కార్యకర్తలు, తెలుగుదేశం జండా ఎగురవేయడం లక్షమన్నారు. మా చిన్న అక్క మౌనిక వివాహం అయిన తర్వాత మాకు, మా భావ మంచు మనోజ్ కుటుంభానికి పెద్ద దిక్కు చంద్రబాబు నాయుడే అన్నారు. కొడుకు పుట్టినరోజు ఆశీర్వాదాలు తీసుకోవడానికి వెళితే టికెట్టు కోసం వెళ్లిందని ప్రచారాలు చేయడం బావ్యం కాదన్నారు. భూమా కుటుంభం మేము ముగ్గురం ఒకటేనని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నందికొట్కూరు కు రావడం జరిగిందని



అన్నారు. బనక చర్ల, ముచ్చుమర్రి ప్రాజెక్టులు సందర్శించారు. ఒక ఉపాధ్యాయుడు లా ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలను చక్కగా వివరించారు అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పై నాకు పూర్తి అవగాహన వచ్చిందని అన్నారు. రాజకీయంలో కి వచ్చే యువత కు ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. ప్రాజెక్టులు సందర్శించడం వైసిపి నాయకులు బురుదజల్లే పని పెట్టుకున్నారని విమర్శించారు. వైసిపి వారు రెండు విషయాలు ప్రచారం చేశారని మన పిల్లలు మన పిల్లలు అని చెప్పుకుంటే బాగుంటుందనీ, వేరే వారి పిల్లలు మన పిల్లలు అని చెప్పుకోవడం బాగాలేదని వ్యంగ్యాస్త్రాలు విసరడం వారికి పరిపాటే అన్నారు. రాయలసీమలో వున్న ముచ్చుమర్రి ప్రాజెక్ట్ కు 2017 జనవరి 2 న ప్రాజెక్ట్ ప్రారంభించే సమయంలో 549 కోట్లు మంజూరు చేసి 90 శాతం పనులు జరిగాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో రెండు పంపులు వేయలేని అసమర్ధ ప్రభుత్వమని ఆరోపించారు. రాయలసీమకు బనక చర్ల ప్రాజెక్ట్ గేట్ వే లాంటిదని, ఈ ప్రాజెక్ట్ కు నీళ్ళు తీసుకొని రాగలిగితే ప్రతి ఎకరాకు నీళ్ళు ఇవ్వవచ్చు అన్నారు. తెలుగుదేశం హయంలోనే పోతి రెడ్డి, ఎస్సార్ బి సి, కేసి కెనాల్, తెలుగు గంగ, హంద్రీ నీవా, ముచ్చు మర్రి, బనక చర్ల ప్రాజెక్టులు శ్రీకారం చుట్టారు అని గుర్తుచేశారు. వైసిపి 2019 నుంచి నేటి వరకు రాయలసీమకు ఏమిచేసింది చెప్పాలన్నారు. టిడిపి హయాంలో 2014 నుంచి2019 వరకు సాగునీటి కోసం68 వేల 293 ఖర్చు పెడితే వైసిపి ప్రభుత్వం కేవలం 22 వేల కోట్లు ఖర్చు పెట్టిందని అన్నారు. రాయలసీమకు 12 వేల 441 కోట్లు ఖర్చు పెడితే వైసిపి రాయలసీమకు 22 కోట్లు ఖర్చు పెట్టిందని అన్నారు. రాయలసీమ రైతుల కోసం చిత్త శుద్ధితో ఎవరు పనిచేశారు రైతులు తెలుసుకోవాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జీవిత లక్షం గోదావరి నుంచి బనక చర్లకు నీళ్ళు తీసుకొని వచ్చి రాయలసీమ కరువు ప్రాంతం లేకుండా చూడాలన్నదే ఆయన లక్షం అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రాజెక్టులపై దృష్టి పెట్టకపోవడం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు కట్టే తెలుగుదేశం పార్టీ కావాలో ,డబ్బులు పెంచుతూ సోమరి పోతులను చేసే వైసిపి ప్రభుత్వం కావాలో రైతులు, ప్రజలు తెలుసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి...నంద్యాలలో శిల్పా కుటుంబము ను ఓడించడమే మా ధ్యేయమని అన్నారు. చివరగా నంద్యాల లో మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రంహానంద రెడ్డి, ఏవి సుబ్బారెడ్డి, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి కి అధిష్టానం టికెట్ ఇస్తే వారి విజయానికి కృషి చేస్తానని చెపుతూ శిల్పా కుటుంబాన్ని అన్నీ విధాలుగా డీ కొట్టే సత్తా ఒక్క భూమా కుటుంభానికి వుందని చెప్పకనే చెప్పారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్ లు మధు సాయి, శివ శంకర్ యాదవ్, తెలుగుదేశం నాయకులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు